


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :55 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 31 అక్టోబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :55 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 31 OCTOBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## అయోధ్యలో కన్నులపండుగగా

# దీపోత్సవ్..

## 28 లక్షల దివ్వెల వెలుగులతో గిన్నిస్ రికార్డ్

- గిన్నీస్ రికార్డు లక్ష్యంగా 28 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలు ఏర్పాటు
- ప్రదర్శనలు నిర్వహించిన ఆరు దేశాలకు చెందిన కళాకారులు
- ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం

వివరాలు 2లో..



## భారత్‌లో డేటా విప్లవం ద్వారా

# ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు



- ఐటీ సర్వ్ ఎలయెన్స్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్
- ఏఐ సమర్థ వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చన్న మంత్రి
- రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశానని వ్యాఖ్య
- తన స్థానాన్ని ప్రజలే నిర్ణయిస్తారన్న లోకేశ్
- ఆర్థికంగా స్థిరపడ్డాకే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రాజకీయాల్లోకి రావాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:** దైనందిన పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సమర్థవంతం గా వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. లాస్ వేగాస్ లోని ఐటీ సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరైన లోకేశ్... ఫైర్ సైడ్ చాట్ లో పారిశ్రామికవేత్త రవి తొట్టెంపూడి అడిగిన ప్రశ్నలకు వివరణాత్మకంగా సమాధానాలిచ్చారు.

వివరాలు 2లో..

## తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు దీపావళి

# శుభాకాంక్షలు




**పెన్ పవర్ డెస్క్:** తెలుగు ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. "నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా నిర్వహించుకొనే వెలుగుల పండుగ దీపావళి. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా.. సూపర్-6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాం. తెలుగింటి ఆడబిడ్డల కళ్లల్లో ఆనందం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడమే ఈ పథకం

వివరాలు 2లో..

## 'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు

# మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

- దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం
- మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సీఎం చంద్రబాబు
- మొన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం
- 1వ తేదీన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం



**పెన్ పవర్ డెస్క్:**సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు.
బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందజేశారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ. 2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది. రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ, మొదటి విడతకు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్ధిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ. 25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ. 2,684 కోట్లు ప్రభుత్వంపై
ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు... పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు

- 24 మంది సభ్యులతో పాలకమండలి
- ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు
- తెలంగాణ నుంచి నన్నూరి నర్సిరెడ్డికి చోటు



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియమితుల య్యారు. టీటీడీ చైర్మన్, సభ్యులను ఈరోజు సాయంత్రం టీటీడీ ప్రకటించింది. 24 మంది సభ్యులతో పాలక మండలిని ప్రక టించింది. టీటీడీలో తెలంగాణ

వివరాలు 2లో..



## సెలవు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు. నేడు (గురువారం) దీపావళి పండుగ సందర్భంగా పెన్ పవర్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 02.11.2024

## జగన్‌తో ఆస్తుల వివాదం... షర్మిలకు భద్రతను పెంచాలని డీజీపీకి కాంగ్రెస్ విజ్ఞప్తి

- డీజీపీకి వినతిపత్రం ఇచ్చిన ఏపీ కాంగ్రెస్ నేతలు
- షర్మిలకు 404 గన్‌మెన్‌లను ఇవ్వాలని విజ్ఞప్తి
- తెలంగాణలోని వై కేటగిరీ సెక్యూరిటీని కొనసాగించాలని విజ్ఞప్తి

**పెన్ పవర్ డెస్క్:**సోదరుడు జగన్‌తో ఆస్తుల వివాదం నేపథ్యంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు భద్రతను పెంచాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతలు బుధవారం డీజీపీకి వినతిపత్రం ఇచ్చారు. షర్మిలకు ప్రస్తుతం ఉన్న 2o2 గన్ మెన్‌కు బదులు 4o4 గన్ మెన్‌ను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో షర్మిలకు వై కేటగిరీ సెక్యూరిటీని కల్పించారని,


వివరాలు 2లో..




# బయటివారు నోరు మూసుకోండి

## జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై సీపీఐ నారాయణ వ్యాఖ్యలు

- ఇది అన్నా చెల్లెళ్ల వివాదం... వారే పరిష్కరించుకుంటారన్న నారాయణ
- కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకని వ్యాఖ్య
- ఆస్తుల తగాదాపై అవసరమైతే విజయమ్మ కలగజేసుకుంటారన్న నారాయణ



**పెన్ పవర్ డెస్క్:**జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై సీపీఐ సీనియర్ నేత నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ అన్నాచెల్లెళ్ల వివాదంలో బయటివారు నోరు మూసుకోవాలన్నారు. వారి వివాదాన్ని వారే పరిష్కరించు కుంటారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో ద్వారా స్పందించారు. కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకన్నారు. ఆస్తుల వివాదంపై విజయమ్మ చాలా స్పష్టంగా చెప్పారని, కాబట్టి బయటివారు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఇది అన్నా చెల్లెళ్ల మధ్య జరుగుతున్న వ్యవహారమని, బయటివారు నోరు

వివరాలు 2లో..

# బెయిల్ రద్దవుతుందని అప్పుడు తెలియదా..

- 'జగన్ బెయిల్ రద్దు కుట్ర' వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- షేర్ల బదలాయింపుకు, జగన్ బెయిల్ రద్దుకు సంబంధం లేదన్న షర్మిల
- జగన్ బెయిల్ రద్దు కుట్ర వ్యాఖ్య ఈ శతాబ్దపు జోక్ అన్న షర్మిల
- ఈడీ గతంలోనూ కంపెనీల ఆస్తులను అటాచ్ చేసిందని వెల్లడి
- కానీ ట్రేడింగ్, బదిలీలను మాత్రం ఆపలేదన్న షర్మిల



**పెన్ పవర్ డెస్క్:**జగన్ బెయిల్ రద్దుకు కుట్ర జరుగుతోందని వైసీపీ చేసిన వ్యాఖ్యలపై ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిల స్పందించారు. షేర్ల బదలాయింపుకు, జగన్ బెయిల్ రద్దుకు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. జగన్ బెయిల్ రద్దు కుట్ర వ్యాఖ్య ఈ శతాబ్దపు జోక్ అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదని, రూ.32 కోట్ల విలువ చేసే కంపెనీ స్థిరాస్తిని మాత్రమేనని వెల్లడించారు.

వివరాలు 2లో..

## జాగ్రత్తలు చెబుతూ... దీపావళి శుభాకాంక్షలు చెప్పిన పవన్ కల్యాణ్

- క్రాకర్స్ జాగ్రత్తగా పేల్చాలని సూచన
- దీపావళి అంటే దీపకాంతితో పాటు బాణసంచా ఉంటుందన్న డిప్యూటీ సీఎం
- అజాగ్రత్తగా... నిర్లక్ష్యంగా ఉంటే కాళరాత్రిగా మారుతుందని హెచ్చరిక

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# కంచెలతో ఈశాన్యం శాంతించేనా

భారత్, మయన్మార్ మధ్య స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్)ను రద్దు చేయాలని, మెరుగైన నిఘాకు వీలుగా 1640 కిలోమీటర్ల నిడివి గల సరిహద్దులో కంచె వేయాలని, గస్తీ మార్గం నిర్మించాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల తిరుగుబాటు సంస్థ నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఇజాక్ ముయివా గ్రూప్) (ఎన్ఎస్‌సిఎన్ ఐఎం) సహా నాగా సంస్థలు, మిజో సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మణిపూర్ ముఖ్యమంత్రులు ఆ నిర్ణయాన్ని స్వాగతించారు. మిజోరామ్, నాగాలాండ్ ముఖ్యమంత్రులు రెండు దేశాల మధ్య సరిహద్దు పొడుగునా ముళ్ల కంచె వేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆ రాష్ట్రాల్లో ఒక్క అసోం మాత్రమే మయన్మార్‌తో సరిహద్దును పంచుకోవడం లేదు. ఎటువంటి వీసా లేకుండా పరస్పర భూభాగంలోకి 16 కిమీ వరకు వెళ్లడానికి సరిహద్దువాసులను అనుమతిస్తున్న ఎఫ్ఎంఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ 2023 సెప్టెంబర్‌లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. 2023 మే 3 నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండ రెచ్చగొట్టడానికి తీవ్రవాదులు ఎఫ్ఎంఆర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ వాదించారు. భారత్, మయన్మార్ మధ్య 1640 కిలోమీటర్ల నిడివి గల అంతర్జాతీయ సరిహద్దు పొడుగునా కంచె వేయడానికి, రోడ్లు నిర్మించడానికి కేంద్రం రూ. 31 వేల కోట్లు ఖర్చును ఆమోదించినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.బీరేన్ సింగ్ వాదనతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఏకీభవిస్తూ, భారత్‌మయన్మార్ సరిహద్దులో కంచె నిర్మాణం మణిపూర్‌లో హింసాకాండ కట్టడికి కేంద్రం అనుసరిస్తున్న వ్యూహాల్లో ఒకటి అని చెప్పారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండకు ప్రధాన కారణమైన సరిహద్దులో 30 కిలోమీటర్ల మేర కంచె పని పూర్తి అయిందని అమిత్ షా తెలియజేశారు. మణిపూర్, కేంద్ర హోమ్ శాఖ మంత్రి వాదనను సహేతుకమైన వ్యక్తులు అంగీకరించడం లేదు. స్వాతంత్ర్యం ముందు కాలం నుంచే ఎఫ్ఎంఆర్ అమలులో ఉన్నదని, ఈ ప్రాంతంలో వివిధ జాతి, వర్గాల మధ్య ఆ విధంగా భారీ స్థాయిలో హింసాకాండ చోటు చేసుకోలేదని వారు వాదిస్తున్నారు. మైతైలు కుకీల జాతుల ఘర్షణలు 2023 మేలో మాత్రమే మొదలై ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అందువల్ల మణిపూర్ సిఎం, కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఆందోళనలు సరికాదన్నారు.

ఎఫ్ఎంఆర్ రద్దుకు రెండు దేశాల మధ్య సరిహద్దుల పొడుగునా కంచె వేయడానికి తీసుకున్న నిర్ణయం మయన్మార్, ఆగ్నేయాసియాతో సన్నిహిత వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాల పెంపునకు 'పొరుగు దేశాలు ముందు' విధానం, 'తూర్పు వైపు కార్యాచరణ' అన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటిత సిద్ధాంతాలకు భిన్నమైనది.వలస పాలకుల సమయం నుంచి కూడా ఉనికిలో ఉన్న మయన్మార్‌తో మన సరిహద్దు రవాణా వ్యవస్థను కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తిరగతోడుతున్నట్లు అయింది. అది మన సన్నిహిత పొరుగు దేశంతో సరిహద్దును సీల్ చేసినట్లు అయింది. ఇప్పుడు మణిపూర్ మయన్మార్‌తో పంచుకుంటున్న 390 కిమీ సరిహద్దులో దాదాపు పది కిమీ మేర కంచె వేయడమైంది.మిజోరామ్ ప్రధాన విద్యార్థుల సంస్థ మిజో జిర్లాయ్ పావల్ (ఎంజడ్‌పి) భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, స్వేచ్ఛా రవాణా వ్యవస్థను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయం పట్ల ఐజాల్ నిరసన తెలియజేసింది. భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ మధ్య బ్రిటిష్ వారు రూపొందించిన అంతర్జాతీయ సరిహద్దులు మిజో ప్రజలను, వారిని సంప్రదించకుండానే వేరు చేశాయని ఎంజడ్‌పి నాయకులు వాదించారు.ఎఫ్ఎంఆర్‌ని వినియోగించుకుంటూ భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చేందుకు మయన్మార్‌లోని తమ బంధువులకు సాయం చేస్తున్నారని మణిపూర్ కుకీలపై ఆరోపణలు ఉన్నాయి. 'మయన్మార్‌కు చెందిన చిన్ కుకీ నార్కో ఉగ్రవాదులు' మణిపూర్‌లో హింసాకాండకు బాధ్యులని మైతైలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ మణిపూర్ సమైక్యత సమన్వయ కమిటీ (సిఒసిఒఎంఐ కొకొమి) ఆరోపించింది. మయన్మార్ నుంచి 'అక్రమ వలస' మైతైల సంస్కృతి, అస్తిత్వానికి ముప్పుగా పరిణమించిందని కొకొమి నేత ఒకరు ఆరోపించారు. కుకీలు మయన్మార్‌లోని 'డ్రగ్ లార్డ్' ప్రేరేపణతో మణిపూర్ కొండల్లో గంజాయి అక్రమంగా సాగు చేస్తున్నారని, ఆ డ్రగ్స్‌ను తక్కిన భారతానికి, ఇతర ఆగ్నేయాసియా దేశాలకు పంపుతున్నారని మైతైల సంస్థలు ఆరోపిస్తున్నాయి. కుకీ సమాజ సంస్థలు ఆ ఆరోపణలను గట్టిగా తిరస్కరించాయి.మణిపూర్‌లో అసోం తరహా ఎన్‌పిఆర్‌ను కోరడం ద్వారాను, భారత్‌లో కుకీల చరిత్రను చెరిపివేయడం ద్వారాను కుకీలు అందరినీ అక్రమ వలసదారులుగా చిత్రించేందుకు మైతైలు ప్రయత్నిస్తున్నారని కుకీలు ఆరోపించారు. భారత్‌లో, మయన్మార్‌లో నివసిస్తున్న గ్రేటర్ జో సమాజాలకు చెందిన ప్రజలను ఒకే సంస్థ కింద 'ఏకీకరణ చేయాలన్న' డిమాండ్‌ను జాతి భావనలను పంచుకునే మిజోలు, కుకీలు, హమర్‌లు తీవ్రతరం చేశారు. భారత్, మయన్మార్ రెండింటిలోనూ ఉన్న కుకీలు, మిజోలు, హమర్‌లు, మయన్మార్, బంగ్లాదేశ్‌కు చెందిన చిన్‌లు గ్రేటర్ జో సమాజంలో ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి సుమారు వెయ్యి మంది చిన్ కాందిశీకులకు మిజోరామ్ కూడా ఆశ్రయం కల్పించింది. 'తిరుగుబాటువాదులు', బంగ్లాదేశ్ భద్రత బలగాల మధ్య సంఘర్షణ అనంతరం వారు చిట్టగాంగ్ పర్వత శ్రేణులకు పారిపోయారు.శతాబ్దాల తరబడి సీమాంతర గిరిజన సమాజాల మధ్య సన్నిహిత సాంప్రదాయక, ఆచారగత, బంధుత్వ సంబంధాలు, వలస పాలన నాటి సరిహద్దుల కృత్రిమ, నిరంకుశ స్వభావాన్ని గుర్తిస్తూ ఎఫ్ఎంఆర్ రూపొందింది. బ్రిటిష్ వారు అసోం, మణిపూర్‌లను (మొదటి బర్మా యుద్ధం తరువాత బర్మీస్ కాన్‌బాంగ్ రాజవంశం నుంచి స్వాధీనం చేసుకున్న ఇతర ప్రాంతాలతో పాటు) తమ అధీనంలో తీసుకున్నప్పుడు 1826లో యండబో సంధి దరిమిలా భారత్, అప్పటి బర్మా మధ్య సరిహద్దులను బ్రిటన్ గీసినప్పటికీ సీమాంతర సంబంధాలను, విభజిత జాతివర్గాల మధ్య కదలికలను పరిమితం చేసే ఏ ప్రయత్నమైనా ఇబ్బందులు సృష్టిస్తుందని వారు భయపడ్డారు. మణిపూర్, నాగాలాండ్‌లో ఉండే ఎన్ఎస్‌సిఎన్ ఇజాక్‌ముయివా వర్గం సరిహద్దుకు రెండు వైపుల నివసించే నాగాలతో సంబంధం తెంచుతుందనే భావనతో కంచె ప్లాన్‌ను వ్యతిరేకించింది. అదే విధంగా మయన్మార్‌లో ఉండే ఖప్లాంగ్ యుంగ్ ఆంగ్ వర్గం కూడా కంచె నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నది. భారత్ మయన్మార్ సరిహద్దులో ముళ్ల కంచె ఏర్పాటును మిజోరామ్ ముఖ్యమంత్రి లాల్దుహోమా, నాగాలాండ్ ముఖ్యమంత్రి నైఫియు రియో కూడా వ్యతిరేకిస్తున్నారు. ఆ ప్లాన్ 'ఆమోదయోగ్యం కాదు' అని లాల్దుహోమా అన్నారు.మిజోరామ్, మయన్మార్‌లో నివసిస్తున్న జో సమాజం ప్రజలకు తమ మధ్య ఎటువంటి అడ్డంకీ లేకుండా నివసించే హక్కు ఉందని ఆయన ఉద్ఘాటించారు. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, పొరుగు దేశంతో స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్) రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిజోరామ్ అసెంబ్లీ ఇటీవల ఒక తీర్మానం ఆమోదించింది.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ఆ సమస్యను పరిశీలించాలి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది సంబంధితులు అందరినీ సంప్రదించి, విస్తృత స్థాయిలో ఏకాభిప్రాయంతో జరగాలి. నిరంకుశంగా నిర్ణయాన్ని రుద్దడం సంక్షోభాన్ని తీవ్రం చేస్తుంది. భౌగోళిక ప్రాంతాలను విభజించవచ్చు కానీ చారిత్రక జాతి అనుబంధం, వారి సంస్కృతి, సంప్రదాయాలను విభజించరాదన్నది దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం భారత్‌లో ఈ భాగంలోగల, మయన్మార్‌లో వారి పాలనలో నివసించే అన్ని జాతి వర్గాలను చర్చల్లో భాగస్వాములను చేయాలి.

# అయోధ్యలో కన్నులపండుగగా దీపోత్సవ్..

**పెన్ పవర్ డెస్క్:** దీపావళి పండుగను పురస్కరించుకుని యూపీలోని అయోధ్యలో ఏర్పాటు చేసిన భవ్య దిపోత్సవ్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. భవ్య దిపోత్సవ్ వేడుకల సందర్భంగా అయోధ్య రామమందిరంలో 28లక్షల దివ్వెలు వెలిగించారు. సరయూ నది ఘాట్‌లో 1100 మంది హారతులు ఇచ్చారు. 28 లక్షల దివ్వెల వెలుగులతో భవ్య దిపోత్సవ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించింది. లక్షలాదిమంది భక్తుల నడుమ అయోధ్య వీధుల్లో రామలక్ష్మణులు ఊరేగారు. ఈ రామలక్ష్మణుల ఊరేగింపు రథాన్ని యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ లాగారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత జరిగిన మొదటి దీపోత్సవ్ వేడుకలను సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది మనం జరుపుకుంటున్న 8వ దీపోత్సవం అని గుర్తు చేశారు. కాశీ వెలిగిపోతోందని.. ప్రపంచం మహా కాశీని చూస్తోందని..

ఇది మనందరికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ వేడుకలు జరుపుకున్నప్పుడు.. అయోధ్యలో రామమందిరం నిర్మించాలని ప్రజలు కోరేవారు. వారు కోరుకున్నట్లుగానే మనం అయోధ్యలో రామమందిరం నిర్మించుకున్నామని పేర్కొన్నారు. హిందువుల ఏండ్ల నాటికల అయిన అయోధ్య రామమందిర నిర్మాణానికి శంఖుస్థాపన చేసినందుకు ప్రధాని మోడీకి ఈ సందర్భంగా యోగి కృతజ్ఞతలు తెలిపారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ పనులు పూర్తయ్యాయని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఇది డబుల్ ఇంజిన్ ప్రభుత్వమని.. ఏది చెబితే అదే చేస్తోందని అన్నారు. నేడు అయోధ్య రామమందిరంలో ప్రజలు వెలిగించే దివ్వెలు కేవలం దివ్వెలు మాత్రమే కాదని.. అవి సనాతన ధర్మ విశ్వాసమన్నారు.

# బెయిల్ రద్దవుతుందని అప్పుడు తెలియదా..

- మొదటి పేజీ తరువాయి

షేర్ల బదలాయింపుపై ఆంక్షలు, అభ్యంతరాలు లేవన్నారు. కాబట్టి ఈ బదలాయింపుకు బెయిల్ రద్దుకు సంబంధం లేదన్నారు.గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, కాని వాటి ట్రేడింగ్, బదిలీలను మాత్రం దర్యాప్తు సంస్థ ఆపలేదని వెల్లడించారు. ఈడీ అటాచ్ చేసింది కాబట్టి షేర్లు బదిలీ చేయకూడదన్న వైసీపీ వాదనలో పస లేదన్నారు. అయినా 100 శాతం వాటాలు బదలాయిస్తానని ఎంవోయూలో జగన్ సంతకం చేశారని గుర్తు చేశారు. ఆరోజు సంతకం చేసినప్పుడు బెయిల్ రద్దవుతుందనే విషయం తెలియదా? అని ప్రశ్నించారు.

షేర్ల బదిలీపై ఆంక్షలే ఉంటే... 2021లో రూ.42 కోట్లకు క్లాసిక్ రియాలిటీ, సండూర్, సరస్వతి షేర్లను విజయమ్మకు ఎలా విక్రయించారు? బెయిల్ రద్దవుతుందని నాడు షేర్లు విక్రయించినప్పుడు తెలియదా? అలా అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని వారికి కూడా తెలుసునన్నారు. షేర్లను విక్రయించి ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. షేర్లు బదిలీ చేస్తే జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు కూడా తెలుసునన్నారు.

# భారత్‌లో డేటా విప్లవం ద్వారా ఏపీకి 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

- మొదటి పేజీ తరువాయి

23 దేశాల నుంచి 2,300 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... 1992లో విడుదల చేసిన ఒక జీఓ కారణంగా ఇంటర్మీడియట్ లో దివ్యాంగులు కేవలం 5 సబ్జెక్టుల్లో మాత్రమే పరీక్షలు రాసే విధానం వల్ల ఇటీవల రాష్ట్రానికి చెందిన విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. నీట్ లో ప్రతిభ కనబర్చిన దివ్యాంగులు ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. వెంటనే అధికార యంత్రాంగాన్ని కదిలించి ఫ్రెష్ గా జీఓ విడుదల చేయడంతో వారికి ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ లాంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు లభించాయన్నారు.

అధికారులు చొరవ చూపకపోతే వారి పరిస్థితి ఏమయ్యేది? గవర్నెన్స్ లో ఇటువంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏఐని వినియోగించాలని భావిస్తున్నట్లు చెప్పారు. గవర్నెన్స్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ తదితర రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.

**అభివృద్ధిలో ఇతర దేశాలతో పోటీపడతాం..**

రానున్న రోజుల్లో భారత్ లో డేటా విప్లవం రాబోతోంది. డేటా సేవల రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయి. అందులో వంద బిలియన్ డాలర్లను ఏపీకి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీపడతామన్నారు లోకేశ్. సవాళ్లను అవకాశాలుగా తీసుకుని పనిచేయడం తమకు అలవాటైందని పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి గత 248 సంవత్సరాల్లో ఎన్నడూ లేనివిధంగా వరదలు వచ్చాయని గుర్తు చేశారు.

ఆ సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరదబాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు. తమ ప్రయత్నం విజయవంతం కావడంతో డ్రోన్ల ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ లో 5 గిన్నిస్ రికార్డులు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రత్యేక డ్రోన్ పాలసీ తెచ్చినట్లు చెప్పారు. ఏఐ వినియోగంతో పాలనా పరమైన సమస్యలను అధిగమించడానికి త్వరలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇది అంతర్జాతీయస్థాయి నిపుణులను తయారు చేస్తుందని తెలిపారు.

**గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం..**

గత అయిదేళ్లూ ఏపీకి చీకటి యుగం అని మంత్రి లోకేశ్ అన్నారు. చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితంలో ఎన్నో క్లిష్ట పరిస్థితులను చవి చూశారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం గురించి చెప్పాలంటే ఒక చాప్టర్ సరిపోదన్నారు. గత అయిదేళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా ఆయన చీకటి జీవితాన్ని అనుభవించారని ఆవేదన వ్యక్తం చేశారు. చేయని తప్పుకు రాజమండ్రి సెంట్రల్ జైలులో 53 రోజులు జైలుశిక్ష అనుభవించారని వాపోయారు. ఇకపై కొత్త చంద్రబాబు నాయుడును ప్రజలు చూడబోతున్నారని తెలిపారు. 2014-19 మధ్య ఆయన అభివృద్ధి చేసిన రాజమండ్రి సెంట్రల్ జైలులోనే బాబు గారిని నిర్బంధించడం కలిచివేసిందన్నారు. ఆనాటి పరిస్థితులు ప్రత్యక్షంగా చూసిన తన భార్య బ్రాహ్మణి ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే ఆ సమయంలో హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి 45వేల మందికి పైగా హాజరుకావడంతో ఆమె తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. బ్రాహ్మణి సహకారం వల్లే తాను రాజకీయాల్లో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 226 రోజుల యువగళం పాదయాత్రలో ఆమె పూర్తి సహాయ, సహకారాలు అందించారని తెలిపారు. తాను తన కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకునే సరికి ప్రతిరోజూ రాత్రి 11 గంటలు అవుతుందన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేయక తప్పదని పేర్కొన్నారు. రాజకీయాల్లో తాత ఎన్టీఆర్ లెగసీని కొనసాగించడం తనకు గర్వంగా ఉందన్నారు.

**రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశాను..**

రాజకీయాల్లో ఎత్తుపల్లాలను చూశానని లోకేశ్ పేర్కొన్నారు. రాజకీయాల్లో భవిష్యత్తు కోసం ఎవరైనా సేఫ్ సీటు ఎంచుకుంటారు. కానీ, తాను మాత్రం 1985 తర్వాత ఎన్నడూ గెలవని మంగళగిరి నియోజకవర్గాన్నిఎంచుకున్నట్లు తెలిపారు. 2014లో పోటీచేసి 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటూ సేవలందించానని తెలిపారు. ఫలితంగా ఇటీవల ఎన్నికల్లో తనను అక్కడి ప్రజలు 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారని హర్షం వ్యక్తం చేశారు.

గెలుపుఓటములతో సంబంధం లేకుండా నిత్యం జనంలో ఉండే నేతలనే ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. జాతీయస్థాయి రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తారా అన్న ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ... తన రాజకీయ భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. శాఖలు నిర్ణయించే సమయంలో లక్షలాది మంది భావిభారత పౌరుల భవిష్యత్తుతో ముడివడి ఉన్న విద్యాశాఖను ఎంపిక చేసుకున్నట్లు చెప్పారు. సవాల్ గా తీసుకుని విద్యా వ్యవస్థలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టానన్నారు. ప్రస్తుత రాజకీయాలు సంక్లిష్టంగా మారాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాతే రాజకీయాల్లోకి రావాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ రాజకీయ విశ్వవిద్యాలయం లాంటిదని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కీలక స్థానాల్లో ఉన్న నేతల మూలాలు టీడీపీతోనే ముడివడి ఉన్నాయన్నారు.

**అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పనిచేస్తాం..**

అభివృద్ధి వికేంద్రీకరణకు కట్టుబడి పని చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు. త్వరలో అక్కడ టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. పారిశ్రామీకరణ నేపథ్యంలో వ్యవసాయరంగం దెబ్బతినకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ పెట్టుబడులు, ఉత్పాదకతకు మధ్య పొంతన లేకపోవడంతో గిట్టుబాటు సమస్య ఏర్పడుతోందని తెలిపారు. రాయలసీమలో బంగారం పండే భూములున్నాయని పేర్కొన్నారు.

తాను పాదయాత్ర నిర్వహించే సమయంలో మామిడి, అరటి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలు పండించే రైతులు తనను కలిసి పలు సమస్యలను తెలియజేశారన్నారు. అంతర్జాతీయంగా గిరాకీ ఉన్న రకాలను సాగుచేయాల్సిందిగా తాను వారికి సూచించినట్లు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం, మార్కెట్ ఇంటర్వెన్షన్ తో రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 2017లో ఐటీ సర్వ్ సదస్సుకు వచ్చానని, మళ్లీ ఇదే సదస్సుకు హాజరై మిత్రులను కలవడం ఆనందంగా ఉందని మంత్రి లోకేశ్ చెప్పారు.


# చంద్రబాబును కలిసిన యోగా గురువు బాబా రామ్‌దేవ్

**అమరావతిలో చంద్రబాబును కలిసిన రామ్‌దేవ్**

**ఏపీలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుపై చర్చ**

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు సీఎం వెల్లడి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కలిశారు. అమరావతిలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఏపీలో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై వారి మధ్య చర్చ జరిగింది.బాబా రామ్‌దేవ్‌తో భేటీకి సంబంధించి చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుతో పాటు వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు పేర్కొన్నారు.





# జగన్‌తో ఆస్తుల వివాదం... షర్మిలకు భద్రతను పెంచాలని డీజీపీకి కాంగ్రెస్ విజ్ఞప్తి

- మొదటి పేజీ తరువాయి

దానిని కొనసాగించాలని కూడా కాంగ్రెస్ నేతలు ఆ లేఖలో కోరారు. ఆమెకు వై కేటగిరీ భద్రతను ఆంధ్రప్రదేశ్‌లోనూ కొనసాగించాలని కోరారు. పార్టీ అధినాయకురాలిగా ఆమె చేసే ముఖ్యమైన కార్యక్రమాలకు భద్రత అవసరమని పేర్కొన్నారు.

# తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు

- మొదటి పేజీ తరువాయి

ముఖ్య ఉద్దేశం. అర్హులైన మహిళలు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది ఎంతో సంతోషించదగిన విషయం. వారి నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేలా స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలి" అని చంద్రబాబు ఆకాంక్షించారు.

# బయటివారు నోరు మూసుకోండి

- మొదటి పేజీ తరువాయి

మూసుకోవడం మంచిదన్నారు. వారే పరిష్కరించుకుంటారన్నారు. జగన్–షర్మిలది కుటుంబ వ్యవహారమన్నారు. రాజకీయ అంశం కాదన్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య వచ్చిన ఆస్తి తగాదాలని... వారు కోర్టుకు కూడా వెళ్లవచ్చు... ఏం చేస్తారో మనకు తెలియదు.. కానీ బయటి వారు అనవసరంగా నోరు పారేసుకోవద్దన్నారు.వాళ్లు తెలివైన వారేనని... వాళ్లే పరిష్కరించుకుంటారని సూచించారు. వారికి ఎవరో చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇది అన్నాచెల్లెళ్ల వ్యవహారమని... అవసరమైతే వాళ్ల అమ్మ జోక్యం చేసుకుంటుందన్నారు. మిగతావారు ఈ అంశం గురించి మాట్లాడటం సమంజసం కాదన్నారు.

# టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు... పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి చోటు

- మొదటి పేజీ తరువాయి

నుంచి ఐదుగురికి చోటు దక్కింది. ఏపీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు చోటు దక్కింది.టీటీడీ బోర్డు సభ్యులు... జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే), వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి (కోవూరు ఎమ్మెల్యే), ఎంఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే), పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి), జాస్తి పూర్ణ సాంబశివరావు, నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ), శ్రీ సదాశివరావు నన్నపనేని, కృష్ణమూర్తి (తమిళనాడు), కోటేశ్వరరావు, మల్లెల రాజశేఖర్ గౌడ్, జంగా కృష్ణమూర్తి, దర్శన్ ఆర్ఎన్ (కర్ణాటక), జస్టిస్ హెచ్ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్, పి.రామ్మూర్తి (తమిళనాడు), జానకీ దేవి తమ్మిశెట్టి, బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ), అనుగోలు రంగశ్రీ (తెలంగాణ), బూరగాపు ఆనందసాయి (తెలంగాణ), సుచిత్ర ఎల్ల (తెలంగాణ), నరేశ్ కుమార్ (కర్ణాటక), డా.ఆదిత్ దేశాయ్ (గుజరాత్), శ్రీసౌరభ్ హెచ్ బోరా (మహారాష్ట్ర).

# జాగ్రత్తలు చెబుతూ... దీపావళి శుభాకాంక్షలు చెప్పిన పవన్ కల్యాణ్

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సకలజనులకు దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. క్రాకర్స్ జాగ్రత్తగా పేల్చాలని కూడా సూచనలు చేశారు. ప్రజలకు పలు సూచనలు చేస్తూ ఆయన శుభాకాంక్షలు చెప్పారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి... దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వుకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి ప్రతీకగా భావిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి దీపావళి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు.

దీపావళి అంటే దీపాల శోభతో పాటు బాణసంచా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అయితే జాగ్రత్తలు పాటిస్తే దీపావళి నిజంగా నయనానందకరంగా... మనస్సులో గుర్తుండి పోతుందన్నారు. కొద్దిగా అజాగ్రత్త ఉన్నా... నిర్లక్ష్యంతోనే టపాకాయలు పేలిస్తే అది కాళరాత్రిగా మారుతుందని హెచ్చరించారు.

ప్రతి సంవత్సరం దీపావళి పండుగ తర్వాత పలువురు బాణసంచా గాయాలతో ఆసుపత్రిపాలు కావడం మనం చూస్తూనే ఉంటామని, కాబట్టి పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనాదిగా జరుపుకుంటున్న ఈ దీపావళి అందరికీ శుభాలను కలిగించి... ఆనందం... ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

# పక్క చూపులు చూస్తున్న ధర్మాన

**శ్రీకాకుళం, అక్టోబరు 30, పెన్ పవర్:** రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన సీనియర్ ఆయన. వైసీపీకి చెందిన ఆ నేత ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ మారతారని, రాజకీయ సన్యాసం తీసుకున్నారని ఆయన మౌనంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ధర్మాన ప్రసాదరావు అంటే తెలుగు రాష్ట్రాలలో తెలియనివారు ఉండరు. మంచి వాక్చాతుర్యంతో పాటు రాజకీయ వ్యూ?హరచనలో ఆయనది అందెవేసిన చేయి. ఇంతటి గొప్ప నేత ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచి సైలెంట్ అయిపోయారు. పార్టీ కార్యకలాపాలకు సైతం దూరంగా ఉంటున్నారు. చివరకు తాను ఎంతగానో ఇష్టపడే దివంగత నేత జ.వా. రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు సైతం దూరంగా ఉన్నారు. దాంతో ఆ సీనియర్ ఆలోచన ఏంటి అన్నది అంతుపట్టడం లేదు.తాడేపల్లిలో జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన శ్రీకాకుళం జిల్లా స్థాయి రివ్యూ సమావేశానికి సైతం ఆయన గైర్హాజరయ్యారు. దీంతో అందరి దృష్టి ప్రసాదరావుపైనే పడింది. ఎందుకు హాజరుకాలేదన్న అంశంపై పెద్దఎత్తున చర్చ నడిచింది. అత్యంత విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం.. ఆయన రాజకీయ వైరాగ్యంలో ఉన్నారని.. రాజకీయంగా ఎటువైపు అడుగులు వేయాలా? అని సమాలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది. ప్రసాదరావు ఆలోచనలు అన్నీ కుమారుడు, రాజకీయ వారసుడు ధర్మాన రామమనోహర్ నాయుడు భవిష్యత్తు చుట్టూనే తిరుగుతున్నాయని ఆయన సన్నిహితులుచెబుతున్నారు.కుమారుడ్ని ఏ పార్టీలో చేర్పిస్తే రాజకీయంగా నిలదొక్కుంటారు అని ధర్మాన ప్రసాదరావు ఆలోచిస్తున్నారట. 2024 ఎన్నికల్లో కుమారుడికి శ్రీకాకుళం శాసన సభ టికెట్ ఇవ్వాలని జగన్‌నిఅడిగి భంగపడ్డారు ప్రసాదరావు. దాంతో ధర్మానకు ఆ ఆవేదన వెంటాడుతోందంట.ఈ కారణాలు విశ్లేషించుకున్న తరువాతే ధర్మాన వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారని ఆయన ఆంతరంగికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వైసీపీలో కొనసాగుతారా? లేక.. వదిలేస్తారా అన్న మీమాంస నెలకొంది.ధర్మాన ప్రసాదరావు మౌనం కొనసాగిస్తున్న కొద్దీ ఆయనపై రకరకాల ప్రచారాలు ఊపందుకుంటున్నాయి. ప్రస్తుతం ధర్మాన అన్న, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ కే మళ్ళీ జిల్లా పార్టీ పగ్గాలు అప్పజెప్పారు. ధర్మాన కృష్ణ దాస్ ఇప్పటికే మూడు సార్లు జిల్లా వైసిపి అధ్యక్షునిగా కొనసాగటంతో ఆయన స్థానంలో వేరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచన కూడా మొదట చేసారట జగన్ మోహన్ రెడ్డి. దానికోసం కొంతమంది జిల్లా నేతల పేర్లు కూడా సెలక్ట్ చేసారట. కానీ చివరి నిమిషంలో జిల్లాలోని సామాజిక



సమీకరణాలు,పార్టీ పట్ల విధేయత, సీనియారిటీ, కుటుంబ నేపథ్యం వంటి అంశాల నేపథ్యంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన కృష్ణ దాస్ కే మళ్ళీ 4వ సారి జిల్లా అధ్యక్షుడిని చేసింది పార్టీ అధిష్టానం.అదే సందర్భంలో కళింగ సామాజికవర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంకి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలికునిగా, మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు డాక్టర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తూ పార్టీ అధిష్ఠానం కార్యవర్గ కూర్పు చేసింది. పార్టీ ప్రతిపక్షంకి పరిమితి అయిన నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ధర్మాన కృష్ణదాస్ ముందు ఇప్పుడు అనేక సవాళ్లు ఉన్నాయి. కృష్ణ దాస్ ముందున్న మొదటి సవాల్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన తమ్ముడు, మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావును యాక్టివ్ చేయడం.జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించిన తర్వాత ప్రమాణస్వీకారోత్సవానికి రావాలని పేరాడ తిలక్, డాక్టర్ అప్పలరాజులతో కలిసి కృష్ణ దాస్ తన తమ్ముడి బంగళాకు వెళ్లి కలిసారట. కానీ ప్రసాదరావు ఆ కార్యక్రమానికి హాజరుకాలేదు. అదే సమయంలోనే జిల్లా నుంచి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలి కాబట్టి కొందరి పేర్లను కూడా సూచించాలని ధర్మాన ప్రసాదరావుకు కోరారట.ఆయన సూచించిన పేర్లను తీసుకొనే పార్టీ అధిష్టానానికి పంపించారట. ఇప్పుడు తమ్ముడ్ని యాక్టివేట్ చేయడం కృష్ణ దాస్ కి పెద్ద విషయమేమీ కాదనీ అతని సన్నిహితులు అంటున్నారు.కానీ వయసులో కృష్ణ దాస్ కంటే ప్రసాదరావు చిన్నవాడయినప్పటికీ ధర్మాన అని గూగుల్ లో వెతికితే ధర్మాన ప్రసాదరావు పేరే మొదట వస్తుంది. కృష్ణదాస్ కంటే రాజకీయాలలో అంత సీనియార్టీ సాధించారు ప్రసాదరావు. కాబట్టి కేవలం అన్న కోసం తన రాజకీయ వ్యూహాలను మార్చుకోడన్న వాదన కూడా ధర్మాన ప్రదరావు సన్నిహితుల నుండి వినిపిస్తుంది. దానికి తోడు దీపం ఉన్నప్పుడే కుమారుడు రామ్మోహన్ నాయుడు రాజకీయ భవిష్యత్ ను చక్కదిద్దాలన్న ఆలోచన కూడా ప్రసాదరావు మదిలో ఉంది.ఓడిపోయినప్పటి నుంచి ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యక్రమాలకు హాజరుకావడం లేదు. ఆరోగ్యం బాగాలేదని అందుకే విశ్రాంతి తీసుకుంటున్నాని ధర్మాన ప్రసాదరావు సన్నిహితులు అంటున్నారు. కానీ జగన్ వ్యవహార శైలి కూడా ధర్మాన ప్రసాదరావు మౌనానికి కారణమన్న వాదన వినిపిస్తుంది. పార్టీ నుంచి చాలామంది బయటకి వెళ్ళి పోవడానికి కూడా జగన్ వ్యవహారం తీరే కారణమంటున్నారు. ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత కూడ జగన్మోహన్ రెడ్డి లో మార్పు రాకపోవడం.. వైసీపీ పరిస్థితి పై కేడర్ లో నమ్మకం తగ్గడం కూడా ధర్మానను ఆలోచన లోనెట్టిందనే వాదన కూడా జిల్లాలో వినిపిస్తుంది.మరో వైపు ధర్మాన ప్రసాదరావు.. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై దృష్టి సారించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కుటుంబనీతో కలిసి దేవాలయాలకు వెళుతున్నారు. దీంతో ధర్మాన తన కుమారుడ్ని రాజాకీయల్లో యాక్టివ్ చేసి తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని నిర్ణయించుకుని ఉంటారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మహీధరరెడ్డికి బుజ్జగింపులు... తలొగ్గేనా

**ఒంగోలు, అక్టోబరు 30, పెన్ పవర్:** ఉమ్మడి ప్రకాశం జిల్లా వైసీపీలో సీనియర్ నేతగా వున్న మాజీ మంత్రి మానుగుంట మహిధర్ రెడ్డి పార్టీ మారబోతున్నాడనే టాక్ జోరుగా నడుస్తోంది. నాలుగు సార్లు కందుకూరు ఎమ్మెల్యేగా, ఉమ్మడి రాష్ట్రానికి మంత్రిగా పనిచేసిన మహిధర్ రెడ్డి మొన్నటి ఎన్నికల ముందు నుంచే వైసీపీకి దూరంగా వుంటూ వస్తున్నారు. ప్రధానంగా కందుకూరు నియోజకవర్గంలో ముందు నుంచి మానుగుంట, దివి కుటుంబాల మధ్య రాజకీయాలు నడుస్తుండేవి. ఆ రెండు కుటుంబాల్లో ఏదో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేవారు.ఆరు దశాబ్దాల నుంచి కందుకూరు నియోజకవర్గ రాజకీయాలను శాసిస్తుంది మానుగుంట కుటుంబం. మహిధర్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడి నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీలో వున్న మహీధర రెడ్డి కందుకూరు నుంచి ఎమ్మెల్యే గా మూడు సార్లు గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీలో చేరిన మహీధర్‌రెడ్డి కందుకూరు నుంచి నాలుగో సారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సీనియర్ నేతగా వున్న మహిధర్ రెడ్డిని మొన్నటి ఎన్నికల్లో వైసిపి అధిష్టానం పక్కన పెట్టింది. 2019 నుంచి ఐదేళ్లు వైసిపి ఎమ్మెల్యేగా వున్న మహీధర్ రెడ్డికి అభ్యర్థుల మార్పులు చేర్పుల్లో భాగంగా మొన్నటి ఎన్నికల్లో టికెట్ కేటాయించలేదు. కందుకూరు టిక్కెట్ ను కనిగిరి ఎమ్మెల్యేగా వున్న బుర్ర మధుసూదన్ యాదవ్‌కు కేటాయించారు జగన్ . ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు మహీధర రెడ్డి వర్గీయులు. ఇదే సమయంలో మహిధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరి టిడిపి నుంచి పోటీ చేస్తాడని ప్రచారం కూడా జరిగింది మహిధర్ రెడ్డి వైసీపీలోనే కొనసాగారు. తనను కాదని మరొక నియోజకవర్గ నుంచి వచ్చిన నేతకు టికెట్ ఇచ్చినా అందరూ సహకరించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు చేతిలో మధుసూదన్ యాదవ్ ఓడిపోయాడు . మహిధర్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేయలేదని.. ఆ కారణంగానే మధుసూదన్ యాదవ్ ఓటమి పాలయ్యారని ప్రచారం జరిగింది. మొన్నటి ఎన్నికల్లో అభ్యర్థి ప్రకటన నాటి నుంచి అసంతృప్తిగా ఉన్న మహిధర్ రెడ్డి ఎన్నికల తర్వాత పూర్తిగా సైలెంట్ అయిపోయారు. వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు.ఉమ్మడి జిల్లా కు చెందిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీ మారుతున్నారు. ఈ నేపథ్యంలోనే మహిధర్ రెడ్డి కూడా పార్టీ మారతాడనే ప్రచారం జోరుగా జరుగుతోంది. ప్రచారానికి అనుగుణంగానే కందుకూరు నియోజకవర్గం వైసీపీలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. కందుకూరులోని మహిదర్ రెడ్డి కార్యాలయంలో జగన్ ఫోటోను తీసివేశారు. దీంతోపాటు దసరా సందర్భంగా మహీధర్ రెడ్డి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి ఫ్లెక్సీలలో జగన్ ఫోటో కనిపించలేదు. జగన్ ఫోటోలు తొలగించడం చూస్తుంటే మహీధర్ ఇక ఆ పార్టీకి గుడ్‌బై చెప్పడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.నెల్లూరు టిడిపి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో మహిధర్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆ సాన్నిహిత్యంతోనే మహిధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు అడుగులు వేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. అయితే మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపిలో ఉండడం, ఆయనతో మహీధర్‌రెడ్డికి సాన్నిహిత్యం ఉండడంతో ఆయన బిజెపిలో చేరుతారని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మహీధర్ రెడ్డి వైసీపీకి దూరం కాబోతున్నారనే సమాచారంతో వైసిపి అధిష్టానం అలర్ట్ అయిందట. ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని కందుకూరు పంపించి మహీధర్ రెడ్డితో చర్చలు జరిపించారంట. దీంతోపాటు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి కూడా మహీధర్ రెడ్డి తో మంతనాలు జరిపినట్టు తెలుస్తుంది .వైసిపి అధిష్టానం బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మహిధర్ రెడ్డి మాత్రం ఓ నిర్ణయానికి వచ్చేసినట్లుగా ఆయన సన్నిహితులు చెబుతున్నారు. టిడిపి వైపుకు వెళ్లేందుకు ఆయన ఆసక్తిగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. త్వరలో జరగబోయే పునర్విభజనలో కందుకూరు నియోజకవర్గం రెండు నియోజకవర్గాలుగా ఏర్పడే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గ పునర్విభజన అనంతరం మహిధర్ రెడ్డి ఏ పార్టీలో చేరేది అనేదానిపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉందంటున్నారు

# వలంటీర్ల ఫ్యూచర్ ఏంటీ...

**విజయవాడ, అక్టోబరు 30, పెన్ పవర్:** ఎన్నికలకు ముందు..ఎన్నికల తర్వాత..వాళ్ల సెంట్రిక్‌గానే చర్చ. కొనసాగిస్తామని అధినేత హామీ. వద్దు సార్ వాళ్లుంటే పార్టీకి నష్టమని లీడర్లు..పెద్ద ఇష్యూనే నడుస్తుంది.ఏపీలో ఎప్పుడూ ఏదో ఒక హాట్ సబ్జెక్ట్ ఉండనే ఉంటుంది. అందులో వాలంటీర్ల ఇష్యూ ఒకటి. ఎన్నికలకు ముందు నుంచి వాలంటీర్ల సెంట్రిక్‌గానే చర్చ జరుగుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంతో వాలంటీర్లు ఎన్నికల ముందు విధుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఆశయం మంచిదే కానీ ఆచరణలో గాడితప్పింది. ఎంతలా అంటే వైసీపీ మంత్రులు, ప్రభుత్వ పెద్దలే వాలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా చెప్పుకునేంత దుర్వినియోగం చేశారు. దాంతో మంచి కంటే చెడే ఎక్కువ జరిగింది. ఎన్నికలప్పుడు వాలంటీర్లతో రాజీనామా చేయించి వైసీపీ నేతలు పార్టీ కోసం పని చేయించుకున్నారు. ఆ విధంగా ఏపీలోని రెండున్నర లక్షల మంది వాలంటీర్లలో లక్ష మంది దాకా తప్పుకున్నారు.అధికారంలోకి వస్తే వాలంటీర్లను తమ ప్రభుత్వం వస్తే బాగా చూసుకుంటామని వారికి పది వేల గౌరవ వేతనం ఇస్తామని టీడీపీ కూటమి నేతలు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ వాలంటీర్ల విషయంలో అయితే ఎటూ తేల్చడం లేదు. వారు ఉద్యమబాట పడతామని హెచ్చరిస్తున్నారు.మంత్రివర్గ సమావేశాల్లో వాలంటీర్ల ప్రస్తావన వస్తున్నా ఎటూ తేల్చలేకపోతున్నారు. వాలంటీర్ల వ్యవస్థతో వైసీపీకి మంచి కంటే చెడ్డ ఎక్కువ మూటకట్టుకుందని టీడీపీ నేతలు చెబుతున్నారు. వాలంటీర్ వ్యవస్థను అమలు చేస్తే ప్రజా ప్రతినిధుల ప్రాధాన్యత తగ్గిపోతుందని కూడా భావిస్తున్నారు. అందుకే వారిని కంటిన్యూ చేయడానికి ఒప్పుకోవడం లేదు.సీఎం చంద్రబాబుకు మాత్రం వాలంటీర్ల వ్యవస్థ విషయంలో కచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయని అంటున్నారు. వాలంటీర్లను కొనసాగించాలని ఆయన అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. వాలంటీర్లలో నిజాయితీపరులను చిత్తశుద్ధి, పనితీరు బాగున్న వారిని కొనసాగించాలనుకుంటున్నారట. విద్యార్హతలు బట్టి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇప్పించి వాళ్ల సేవలు వాడుకోవాలని సీఎం ఆలోచిస్తున్నారని అంటున్నారు.వాలంటీర్లను కొన్ని రకాల ప్రభుత్వ సేవల కోసం వాడుకోవడం ద్వారా..ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిని ఏర్పాటు చేసుకోవాలని బాబు ఆలోచిస్తున్నారని అంటున్నారు. వాలంటీర్ల విషయంలో వైసీపీ చేసిన తప్పులు చేయకుండా బాగా నడిపిస్తే మంచి వ్యవస్థగా ఉంటుందని భావిస్తున్నారట. ఇక మొత్తం వాలంటీర్లను తీసుకోవడం కంటే రాజీనామా చేసిన వారిని పక్కన పెట్టాలనుకుంటున్నారు.మిగిలిన వారిలో కూడా అర్హత ఉన్నవారిని..అవసరమైన వరకే వాలంటీర్లను తీసుకుని మాట నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని అంటున్నారు. వాలంటీర్ల వ్యవస్థపై త్వరలో మంచి నిర్ణయం రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. నవంబర్ 6న జరిగే మంత్రివర్గ సమావేశంలో వాలంటీర్ల కొనసాగింపు.. కొత్తవారి నియామకంపై డెసిషన్ తీసుకుంటారని అంటున్నారు. ఈసారి వచ్చే వాలంటీర్లు టీడీపీ శిక్షణలో తర్ఫీదు తీసుకుని జనంలోకి వెళ్తారని చెబుతున్నారు.

# ఏక్ పోలీస్ నినాదం వెనుక రాజకీయం !

**కరీంనగర్, అక్టోబరు 30 , పెన్ పవర్:** తెలంగాణ పోలీస్ బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబాలు రోడ్డెక్కి నిరసనలు చేపట్టడం.. ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. పోలీసులు ప్రభుత్వ ఉద్యోగులే కానీ వారికి ప్రత్యేకమైన సర్వీస్ రూల్స్ ఉంటాయి. వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయడాన్ని సీరియస్ గా పరిగణిస్తారు. ఎలాంటి వివరణ కూడా అడగకుండా డిస్మిస్ చేయగలరు కూడా. ఇంత రిస్క్ ఉన్నా బెటాలియన్ పోలీసులు, వారి కుటుంబాలు ఆందోళనలు చేస్తున్నారు. ఈ క్రమంలో పది మందిని డిస్మిస్ చేసేశారు. మరో 39 మందిని సస్పెండ్ చేశారు. ఇంత రిస్క్ తీసుకోవడానికి కారణం ఏమిటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పోలీస్ బెటాలియన్ ఉద్యోగులు ఏక్ పోలీస్ నినాదంతో ఉద్యమం చేస్తున్నారు. గతంలో ఉన్న విధానాన్నే పాటిస్తామని డీజీపీ ఉత్తర్వులు ఇచ్చారు. అయినా పోలీసులు ఆందోళనలు చేశారు. ఇలా చేయడం వెనుక వెనుక బలమైన రాజకీయ శక్తి ఉందని.. తమ ఆందోళనతో ప్రభుత్వం తగ్గింది కాబట్టి ఇంకా ఏదో చేయాలన్న తపనతోనే వారిని రెచ్చగొడుతున్నాని ప్రభుత్వ వర్గాలు నిర్ణయానికి వచ్చాయి. పోలీసు కుటుంబాలకు కష్టాలు ఉండవని ఎవరూ చెప్పరు. బెటాలియన్ పోలీసులకు ఉంటాయి. మామూలు పోలీసులకూ ఉంటాయి. ఎవరి స్థాయిలో వారికి కష్టాలుంటాయి. అందుకే ఎవరికి వారు యూనియన్లు పెట్టుకుని పోరాడతారు. కానీ దానికి కూడా ఓ పద్దతి ఉంటుంది. పోలీసు అనే ట్యాగ్ వేసుకున్న వారికి ఎంత చిరుద్యోగికి అయినా ఎంతో బాధ్యత ఉంటుందని ప్రభుత్వం గుర్తు చేసింది. హఠాత్తుగా పోలీసులు హైదరాబాద్‌లో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు చేశారు. మళ్లీ రజాకార్ రాజ్యం వచ్చిందని హరీష్ రావు ఆరోపించారు. ఇలా పోలీస్ యాక్ట్ అమలు చేయడానికి పండుగలే కారణం అని పోలీసులు చెబుతున్నారు. కానీ విశ్వసనీయ సమాచారం మేరకు ముఖ్యమంత్రి నివాసంతో పాటు సెక్రటేరియట్ ను ముట్టడించి పెద్ద ఎత్తున సంచలనం రేపడానికి గట్టి కుట్ర జరిగిందని పోలీసులకు స్పష్టమైన సమాచారం వచ్చిందని తెలుస్తోంది. అందుకే సచివాలయంలో విధులు నిర్వహించే పోలీసులకు ప్రత్యేకమైన హెచ్చరికలు జారీ చేశారు. రేవంత్ ఇంటి వద్ద భద్రతను పెంచారు. సుదీర్ఘ కాలం డిపార్టుమెంట్‌లో పని చేసి రాజకీయ నేత అవతారం ఎత్తిన ఓ నేత బెటాలియన్ పోలీసులను పూర్తి స్థాయిలో రెచ్చగొట్టారన్న అభిప్రాయం వినిపిస్తోంది. కులాల పేరుతో రాజకీయం చేయడంలో దిట్ట అయిన ఆయన ఓ వర్గం బెటాలియన్ పోలీసులకు భరోసా ఇచ్చి మరీ రోడ్డెక్కేలా చేశారని అంటన్నారు. వారితో భారీ ఆందోళనలకు ప్లాన్ చేశారని అంటున్నారు. దీనిపై విస్పష్టమైన సమాచారం అందడంతోనే పోలీస్ యాక్ట్ అమలు చేసినట్లుగా తెలుస్తోంది. ఈ వ్యవహారం సంచలనంగా మారుతోంది. ఇంకా పలువురు బెటాలియన్ కానిస్టేబుళ్లపై రాజకీయ కుట్ర చేసినందుకు డిస్మిస్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది.

## నెల్లూరులో బ్లూ వర్సెస్ ఎల్లో ఆర్మీ

**నెల్లూరు, అక్టోబరు 30, (పెన్ పవర్:** ఏపీ.. ఈ పేరు వినగానే ఫస్ట్ గుర్తొచ్చేది రాజకీయం. ఏ పని చేస్తున్నా.. ఎక్కడ ఉన్నా.. అక్కడ రాజకీయం కామన్. తాజాగా దీపావళి పండగ సందర్భంగా కూడా పొలిటీషియన్స్‌ను వాడేస్తున్నారు. నెల్లూరులో బాణసంచా వ్యాపారులు వినూత్నంగా ఆలోచించారు. పొలిటికల్ టపాసులను విక్రయిస్తూ ఆకర్షిస్తున్నారు.నెల్లూరులో వినియోగదారులను ఆకర్షించడానికి బాణసంచా వ్యాపారులు వినూత్నంగా ఆలోచించారు. బాణసంచా పెట్టెలకు రాజకీయ రంగులేశారు. ఏ పార్టీని ఇబ్బంది పెట్టకుండా.. రెండుపార్టీలను సమానంగా చూశారు. టీడీపీ, వైసీపీ రంగులతో బాక్స్‌లు తయారు చేసి.. వాటిపై ఆయా పార్టీల నేతల ఫొటోలు వేసేశారు. నెల్లూరు ఇప్పుడు ఈ యాపారం ట్రెండింగ్‌లో ఉంది.పసుపు రంగు బాక్స్‌లకు యెల్లో ఆర్మీ అని రాసిపెట్టారు. వాటిపై సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బొమ్మలు ఉన్నాయి. సైకిల్ గుర్తును మధ్యలో పెట్టారు. ఇక మరో పొలిటికల్ టపాసుల బాక్స్‌కు బ్లూ కలర్ వేశారు. దానిపై బ్లూ వారియర్స్ అని రాసి ఉంది. ఈ బాక్స్‌పై వైఎస్ జగన్, వైఎస్సార్ చిత్రాలు ఉన్నాయి. ఈ పొలిటికల్ టపాసులు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని వినియోగదారులు చెబుతున్నారు.పొలిటికల్ టపాసుల సంగతి అటుంచితే.. బాణసంచా విక్రయ కేంద్రాల్లో జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా.. భారీ నష్టం తప్పదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం పలు నిబంధనలు వెల్లడించిందని.. వాటిని పాటించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

**జాగ్రత్తలు ఇవే..**

1.టపాసులు విక్రయించే దుకాణాల వద్ద బకెట్లలో ఇసుక, డ్రమ్ముల నిండుగా నీళ్లు ఉంచుకోవాలి.
2.చట్టబద్ధంగా ఆమోదించిన, నాణ్యమైన టపాసులనే విక్రయించాలి.
3.నాణ్యతతో కూడిన తీగలు, విద్యుత్తు సామాగ్రితో వసతులు ఏర్పాటు చేసుకోవాలి.
4.పోలీస్, అగ్నిమాపక శాఖ తనిఖీల్లో బాణసంచా అక్రమ నిల్వలను గుర్తిస్తే కఠిన చర్యలుంటాయి.
5.నిబంధనల ప్రకారం ఇళ్ల మధ్య పెద్ద ఎత్తున నిల్వలుంచొద్దు. అలా చేస్తే లైసెన్స్‌లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం.
6.నాణ్యమైన టపాసులు కొనుగోలు చేయడం ఉత్తమం.
7.భవనాలు, వాహనాలు, మండే స్వభావం ఉన్న పదార్థాలకు దూరంగా.. పార్కులు, మైదానాలు, బహిరంగ ప్రదేశాల్లో బాణసంచా కాల్చడం మంచిది.
8.కాటన్ వస్త్రాలు ధరించాలి. కాల్చిపడేసిన వాటిని ఒక బకెట్‌లో వేయాలి.
9.చిన్నారులు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి. పేలని టపాసులను మళ్లీ కాల్చేందుకు ప్రయత్నిస్తారు. కళ్లు, చేతులకు గాయాలయ్యే ప్రమాదముంది.
10.తక్షణ సాయానికి..: ఏదైనా ప్రమాదం సంభవించినా, ఇబ్బందులెదురైనా వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించాలి.

## జగన్ వ్యూహాత్మక తప్పిదం...



**విజయవాడ, అక్టోబరు 30, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ కుటుంబ ఆస్తుల వివాదం ఇప్పుడు హాట్ టాపిక్. ఈ అంశంలో స్పేస్ లేకపోయినా టీడీపీని తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రయత్నించింది. అయితే ప్రధానంగా తమ ఎటాక్ మాత్రం జగన్ సోదరి షర్మిలపైనే గురి పెట్టారు. ఆమెపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. షర్మిల కూడా వాటికి కౌంటర్ ఇచ్చారు. కానీ ఈ మొత్తం అంశంలో వైఎస్ఆర్‌సీపీ చివరికి వెనక్కి తగ్గింది. ఇక ఎవరూ మాట్లాడవద్దని తమ పార్టీ నేతలకు సందేశం పంపింది. ఆస్తుల విషయం కోర్టులో ఉంది కాబట్టి అక్కడే వాదనలు వినిపించుకుందామని చెప్పింది. కానీ ఇప్పటి వరకూ జరిగిన రాజకీయంలో జరిగిన డ్యామేజ్‌ను మాత్రం కవర్ చేసుకోవడం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. వైఎస్ కుటుంబంలో ఆస్తుల వివాదం ఉందని చాలా మందికి తెలుసు. కానీ ఎప్పుడూ అటు షర్మిల కానీ ఇటు జగన్ కానీ బహిరంగంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ప్రజల్లో చర్చనీయాంశం చేయలేదు. ఏదైనా అంతర్గతంగానే చర్చించుకున్నారు. కానీ ఎప్పుడు అయితే జగన్ తన సోదరి, తల్లిపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో కేసు వేశారో.. ఆ విషయం ఎప్పుడు బయటకు తెలిసిందో అదే పెచ్చు సంచలనం అయింది. తల్లి, చెల్లిపై జగన్ కోర్టుకెల్లడం అదీ కూడా గిఫ్ట్ గా ఇచ్చిన ఆస్తుల్ని వెనక్కి తీసుకుంటానని చెప్పడం ఏమిటన్న చర్చ రాష్ట్రమంతటా నడిచింది. దీనిపై వైసీపీ ఏ వాదన వినిపించినా.. తల్లి, చెల్లిని కోర్టుకు లాగిన జగన్ అన్న మాటే ఎక్కువగా ప్రజల్లోకి వెళ్లింది. షర్మిల తమ మధ్య ఆస్తుల వివాదం ఉందని ఎప్పుడూ ప్రకటించలేదు. ఎన్సీఎల్టీలో కేసు వేసిన తర్వాత మాత్రమే ఆమె స్పందించారు. వైసీపీ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేస్తూండటం.. సాక్షి పత్రికలో జగన్ వాదన వినిపిస్తూ.. షర్మిలదే తప్పు అని ఓ పేజీ కథనం ప్రచురించడంతో ఆమె కూడా తన వాదన వినిపిస్తూ లేఖ విడుదల చేశారు. వైసీపీ నేతలు తర్వాత ప్రెస్‌మీట్లు పెట్టి వరుసగా విమర్శలు చేస్తూండటంతో ప్రెస్ మీట్ పెట్టి కన్నీరు పెట్టుకున్నారు. విజయసాయిరెడ్డి ప్రెస్ మీట్ పెట్టి షర్మిల చంద్రబాబును ఇంప్రెస్ చేయడానికి పసుపుచీర కట్టుకుని వెళ్లారని చేసిన వ్యాఖ్యలతో వైసీపీ వ్యవహారంపై ప్రజల్లో మరింత నెగెటివ్ చర్చకు దారి తీసింది. ఈ విషయాన్ని గుర్తించి ఇక ఆపేయాలని వైసీపీ నిర్ణయించుకుంది. సోదరి షర్మిలకు జగన్ ప్రేమతో తన స్వార్జితాన్ని పంచాలనుకున్నారని వైసీపీ వర్గాలు అంటున్నాయి. అయితే తాను జగన్ కోసం వైసీపీ కోసం ఎంత కష్టపడ్డానో చెబుతున్న షర్మిల తన కోసం ఒక్క సాయం అయినా చేశారో చెప్పాలన్నారు. రాజకీయ పదవుల్ని ఇవ్వలేదు. పార్టీలో పదవుల్ని ఇవ్వలేదు. తనకు రావాల్సిన ఆస్తులు ఇవ్వడానికే ఇబ్బంది పెడుతున్నాని షర్మిల అంటున్నారు. సాధారణంగా మహిళ వైపే సానుభూతి ఉంటుంది. జరుగుతున్న విషయాలతో పాటు ఆమె కన్నీరు పెట్టుకోవడంతో వైసీపీ సానుభూతి పరుల్లోనూ షర్మిలకే అడ్వాంటేజ్ కనిపిస్తోంది. అందుకే వైసీపీ వీలైనంతగా అండర్ ప్లే చేయడానికి డిసైడయింది.

## ఎయిమ్స్ లో డ్రోన్ సేవలు




**విజయవాడ, అక్టోబరు 30, పెన్ పవర్:** టెక్నాలజీ రోజురోజుకు ఓ రేంజ్‌లో అప్‌డేట్ అవుతుంది. సాంకేతికత కొత్త రూపు సంతరించుకుంటుంది. తాజాగా వచ్చిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ రేంజ్ అప్‌గ్రేడేషన్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక టెక్నాలజీని హెల్త్ సెక్టార్‌లో కూడా మిక్స్ చేసి.. అద్భుతాలు చేయాలని కేంద్రం ప్రణాళికలు పెట్టు?కుని ముందుకు వెళ్తుంది. మంగళగిరి ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఎయిమ్స్‌లో డ్రోన్ సేవలను ప్రధాని నరేంద్ర మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఎయిమ్స్ వైద్యులు ప్రయోగాత్మకంగా డ్రోన్ పరీక్ష నిర్వహించారు. దానిలో భాగంగా.. ఎయిమ్స్ నుంచి నూతక్కి పీహెచ్‌సీ వరకూ డ్రోన్‌ను ప్రయోగించారు. ఓ మహిళా రోగి నుంచి బ్లెడ్ శాంపిల్ సేకరించిన డ్రోన్.. అక్కడి నుంచి ఎయిమ్స్‌కు తిరిగొచ్చింది. మంగళగిరి ఎయిమ్స్ నుంచి నూతక్కి ఈ ప్రాథమిక వైద్య కేంద్రం దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో ఉంది. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డ్రోన్ల ఉపయోగంపై ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు మంగళగిరి డాక్టర్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు, రక్త సేకరణ వంటి సేవల్లో డ్రోన్ల వినియోగం మంచి ఫలితాలు ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు ఎయిమ్స్ వైద్యులు. మారుమూల ప్రాంతాల్లోని రోగులకు సమర్థవంతమైన వైద్య సేవలను అందించడంలో సాంకేతికతను ఉపయోగించుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

# భారత్‌ను ఓడించవచ్చు.. క్రికెట్ దేశాలకు మేమే స్ఫూర్తి: న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో స్వదేశంలో మ్యాచ్ అంటే సిరీస్ కు ముందు ప్రత్యర్థి సగం ఆశలు వదులుకుంటుంది. 12 ఏళ్లుగా ప్రత్యర్థిని వణికిస్తూ ఒక్క సిరీస్ ఓడిపోకుండా విజయాలు సాధిస్తూ వచ్చింది. స్వదేశంలో న్యూజిలాండ్ తో సిరీస్ అనేసరికి మరో సిరీస్ ఖాతాలో వేసుకోవచ్చు అనుకున్నారు. అయితే రెండు వారాలు గడిచేసరికి భారత్ కు న్యూజిలాండ్ దిమ్మ తిరిగే షాక్ ఇచ్చింది. భారత్ లో టెస్ట్ మ్యాచ్ గెలవడమే కష్టం అనుకున్న దశలో.. పూణే టెస్టులోనూ గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకొని సంచలనం సృష్టించింది. తమ దేశ క్రికెట్ చరిత్రలోనే అతి పెద్ద టెస్ట్ సిరీస్ విజయాన్ని సొంతం చేసుకుంది. టీమిండియాపై నెగ్గి 12 ఏళ్ళ తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో గెలిచిన న్యూజిలాండ్.. పూణే వేదికగా జరిగిన రెండో టెస్టులో 113 పరుగుల తేడాతో విజయం సాధించింది.

భారత్, న్యూజిలాండ్ మధ్య శుక్రవారం (నవంబర్ 1) నుంచి మూడో టెస్ట్ ప్రారంభం కానుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కు ముందు న్యూజిలాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "12 ఏళ్ళ తర్వాత భారత్ జైత్ర యాత్రకు స్వదేశంలో బ్రేక్ లు పడ్డాయి. వరుసగా స్వదేశంలో 18 సిరీస్ లు గెలుచుకున్న భారత్ ను ఓడించడం మాకు చాలా ఆనందాన్ని కలిగిస్తుంది. ఇండియాను ఇండియాలో ఓడించడం సాధ్యమేనని ఇతర జట్లకు మా ద్వారా నిరూపించబడింది". అని సౌథీ చెప్పకొచ్చాడు. చివరి టెస్ట్ మ్యాచ్ లోనూ కివీస్ గెలిస్తే భారత సుదీర్ఘ రికార్డ్ బ్రేక్ చేస్తుంది. సొంతగడ్డపై భారత్ చివరిసారిగా 2000 సంవత్సరంలో సిరీస్ కోల్పోయింది. సౌతాఫ్రికాపై భారత్ 2000 సంవత్సరంలో సచిన్ టెండూల్కర్ కెప్టెన్సీలో 0-2 తేడాతో ఓడిపోయింది. ముంబైలో జరిగిన మ్యాచ్ లో నాలుగు వికెట్లు తేడాతో ఓడిన భారత్.. ఆ తర్వాత బెంగళూరు టెస్టులో ఇన్నింగ్స్ 71 పరుగుల తేడాతో ఓడిపోయింది. భారత్ గడ్డపై టీమిండియాను క్లీన్ స్వీప్ చేసిన చివరి జట్టు సౌతాఫ్రికా. 24 ఏళ్ళ తర్వాత కివీస్ కు వైట్ వాష్ చేసే అవకాశం వచ్చింది.

# టెస్ట్ ర్యాంకింగ్స్.. బుమ్రాను వెనక్కి నెట్టి నెం.1 బౌలర్‌గా సఫారీ స్పీడ్ స్టార్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లో సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబడ సత్తా చాటాడు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానానికి చేరుకున్నాడు. నిన్నటి వరకు టాప్ ర్యాంక్ లో ఉన్న భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను సఫారీ బౌలర్ వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ లో రబడ బంగ్లాదేశ్ పై జరిగిన తొలి టెస్టులో 9 వికెట్లతో అదరగొట్టాడు. ఈ క్రమంలో 300 వికెట్లు పూర్తి చేసుకొని బంతుల పరంగా వేగంగా ఈ ఘనత సాధించిన బౌలర్ గా నిలిచాడు. మరోవైపు బుమ్రా ప్రస్తుతం స్వదేశంలో జరుగుతున్న న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్ లో విఫలమయ్యాడు. ఈ కారణంగానే టీమిండియా స్టార్ పేసర్ ర్యాంకింగ్స్ లో వెనక పడ్డాడు. బంగ్లాతో టెస్టుకు ముందు నాలుగో స్థానంలో రబడ ఏకంగా మూడు స్థానాలు ఎగబాకాడు. బుమ్రాతో పాటు జోష్ హేజిల్‌వుడ్, రవిచంద్రన్ అశ్విన్‌ల దాటి నెంబర్ వన్ స్థానంలో నిలిచాడు. 2018 జనవరిలో తొలిసారిగా అగ్ర స్థానాన్ని అందుకున్న ఈ సఫారీ ఫాస్ట్ బౌలర్.. 2019 లో చివరిసారి నెంబర్ వన్ బౌలర్ గా కొనసాగాడు. ప్రస్తుత టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్ విషయానికి వస్తే రబడ తొలి స్థానంలో ఉండగా.. హేజిల్‌వుడ్, బుమ్రా, అశ్విన్ వరుసగా రెండు, మూడు , నాలుగు స్థానాల్లో నిలిచారు. జడేజా రెండు స్థానాలు దిగజారి 8 వ స్థానంలో ఉన్నాడు. ఈ వారం అతి పెద్ద విషయం ఏంటంటే.. ఇంగ్లాండ్ పై సంచలన ప్రదర్శనతో అద్భుతంగా రాణించిన స్పిన్నర్ నోమన్ అలీ 8 స్థానాలు ఎగబాకి తొమ్మిదో ర్యాంక్ కు చేరుకున్నాడు. పూణే టెస్టులో భారత్ పై 13 వికెట్లు తీసుకున్న న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ 30 స్థానాలు ఎగబాకి 44వ స్థానానికి చేరుకున్నాడు.






# డుప్లెసిస్ ఔట్.. ఆర్సీబీ సారథిగా మళ్లీ కోహ్లీనే?

### ఆటగాళ్ల రిటెన్షన్‌కు రేపు చివరి గడువు

### డుప్లెసిస్‌ను వదిలించుకునే యోచనలో ఆర్సీబీ

### అదే జరిగితే కోహ్లీకి తిరిగి అప్పగించే యోచన

### విరాట్ అంగీకరించకుంటే కేఎల్ రాహుల్‌కు పగ్గాలు?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కి ఉండే ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవకపోయినా ఆ జట్టుకు అభిమానులు మాత్రం తగ్గడం లేదు. కారణం ఆ జట్టు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ. కెప్టెన్సీని త్యాగం చేసి కప్పు కోసం చెమటోడుస్తున్నా టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మారింది. ఈ నేపథ్యంలో కోహ్లీకి సంబంధించి మరో వార్త ఇప్పుడు చక్కర్లు కొడుతోంది. ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ ఆటగాళ్ల జాబితాను ప్రకటించేందుకు రేపే చివరి గడువు కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఏ జట్టు ఎవరిని వదులుకుంటుంది? ఎవరిని అట్టి పెట్టుకుంటాయన్న దానిపై అభిమానుల్లో చర్చ మొదలైంది.

**డుప్లెసిస్‌ను వదిలించుకునే యోచన**

ఈ నేపథ్యంలోనే కోహ్లీపై ఇప్పుడు ఎడతెగని చర్చ జరుగుతోంది. కెప్టెన్సీ నుంచి కోహ్లీ తప్పుకున్న తర్వాత గత మూడు సీజన్లుగా జట్టును డుప్లెసిస్ నడిపిస్తున్నాడు. అయితే, ఇప్పుడు అతడిని రిటెయిన్ చేసుకునేందుకు ఆర్సీబీ సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ అదే జరిగి జట్టు అతడిని వదిలేస్తే జట్టుకు కొత్త కెప్టెన్ అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో కోహ్లీ పేరు మరోమారు తెరపైకి వచ్చింది. డుప్లెసిస్‌ను కనుక జట్టు వదులుకుంటే అతడి స్థానంలో మళ్లీ





కోహ్లీకే పగ్గాలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టేందుకు కోహ్లీ అంగీకరిస్తాడా? లేదా? అన్న దానిపైనా చర్చ జరుగుతోంది.

**కోహ్లీ నో అంటే రాహుల్**

ఈసారి వేలంలో కేఎల్ రాహుల్, రిషభ్‌పంత్‌ను కూడా తీసుకోవాలని యోచిస్తున్న ఆర్సీబీ.. కోహ్లీ కనుక కెప్టెన్సీ పగ్గాలు అందుకునేందుకు నిరాకరిస్తే అప్పుడు కేఎల్ రాహుల్‌కు ఆ బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నట్టు తెలిసింది. అయితే, దీనిపై ఆర్సీబీ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఆర్సీబీకి ఆడుతున్న కోహ్లీ 2013 నుంచి 2021 వరకు కెప్టెన్‌గా కొనసాగాడు. ఒకసారి జట్టును ఫైనల్‌కు చేర్చినా టైటిల్ మాత్రం అందించలేకపోయాడు.

# వైల్డ్ లైఫ్ సఫారీలో సమ్యుక్త.. సింప్లిసిటీలో అందాల రాణి!



కృతి సనన్ వార్డ్‌రోబ్ అప్రయత్నంగా ఫ్యాషన్ ఎంపికలతో నిండి ఉంది

**హైదరాబాద్ పెన్ పవర్:** సౌత్ సినిమా పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అందాల తార సమ్యుక్త మీనన్, ప్రస్తుతం వైల్డ్ లైఫ్ సఫారీలో విహరిస్తూ తీసుకున్న కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. "%×త్రీ ్ష్రవ ఔఱశ్రీ‑స%" అంటూ యాలా నేషనల్ పార్క్ నుండి ఈ ఫోటోలను పోస్ట్ చేయడం ద్వారా, ఆమె ప్రకృతి ప్రేమను వ్యక్తపరిచింది. పచ్చని చెట్లు, నీటితో నిండిన సరస్సు, మరియు వైల్డ్ లైఫ్ సౌందర్యాలను ఆస్వాదిస్తూ ఆమె తన ప్రయాణాన్ని ఫ్యాన్స్‌తో పంచుకున్నారు. ఈ ఫోటోల్లో ఆమె నేచురల్ లుక్‌తో, సింపుల్ మేకప్‌లో ఎంతో అందంగా కనిపిస్తోంది. సమ్యుక్త మీనన్ కెరీర్ గురించి మాట్లాడుకుంటే, ఆమె అతి తక్కువ కాలంలోనే సౌత్ ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె నటనలో వైవిధ్యాన్ని చూపుతూ, ప్రతి పాత్రలో ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించేందుకు సిద్ధమైంది. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సమ్యుక్త ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాజెక్ట్ 2024 వేసవిలో విడుదల కానుంది. ఇక గ్లామర్ పాత్రల్లో మాత్రమే కాకుండా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నంలో ఉంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న చిత్రంలో కూడా ఆమెకు మంచి పాత్ర లభించింది. అదేవిధంగా, లారెన్స్‌తో చేస్తున్న మరొక చిత్రంలో కూడా సమ్యుక్త అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోనూ సమ్యుక్త గ్లామర్ మరియు నటనా ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. తన వైల్డ్ లైఫ్ సఫారీ అనుభవాలను పంచుకుంటూ ఇన్‌స్టాలో చేసిన ఈ పోస్ట్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె సింప్లిసిటీకి, ప్రకృతి ప్రేమకు ఫిదా అవుతున్నారు. ప్రతి ఫోటోలో ఆమె చిరునవ్వుతో ప్రకృతిలో నిండుగా మమేకం అవుతూ కనిపిస్తోంది.





ఎరుపు రంగులో నేహా శెట్టి యొక్క ఫ్యాషన్ ప్రకటన

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com